ప్రళయాన్ని తెచ్చే
మనిషి స్వార్థానికి
అంతం ఎక్కడ?

# ప్రళయగీతం

కొత్తపల్లి
ఆంజనేయశర్మ
కథ

రాత్రి బాగా పొద్దుపోయినవేళ... టీవీలో ఎన్నికల విశ్లేషణ చూస్తుండగా అప్పుడొచ్చింది మెసేజి... "రాష్ట్రపతి మనుమడు, మనుమరాలిని MJF వాళ్ళు కిడ్నాప్ చేశారని, ఇరవై నాలుగు గంటలలోగా సోనామార్గ్ దగ్గర అరెస్టు చేసిన తమ అనుచరులను విడిచిపెట్టకపోతే వారి ప్రాణాలు దక్కవని"

కాశ్మీర్‌లో మిలిటెంట్లు ఈ స్థాయిదాకా వెళ్ళిపోయారా! ఆశ్చర్యంతో లేచి టీవీ కట్టేయబోతుండగా ఫోన్ మోగింది. రిసీవర్ ఎత్తి

'హలో కల్నల్ భట్టాచార్య హియర్' అన్నాను.

'హల్లో సర్! నేను మేజర్ వర్మగారి పియ్యేని మాట్లాడుతున్నాను. బహుశా మీకిప్పటికే విషయం తెలుసుండొచ్చు. హోమ్ శాఖ ఈ గండంనుంచి ఎలాగైనా బయటపడాలని చూస్తోంది. పారామిలటరీతోసహా దేశంనుంచి అదనపు బలగాలను ఇక్కడకు రప్పించాలని ఆదేశాలొచ్చాయి. మీరు వెంటనే బయలుదేరి ఫ్లయిట్‌లో వచ్చేయండి. ఆర్డర్సన్నీ వెంటనే పంపిస్తున్నాం...' కంగారుగా చెప్పి ఫోన్ పెట్టేశాడు.

రిసీవర్ క్రెడిల్ మీదుంచి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ వెళ్ళి సూట్‌కేసులో బట్టలు సర్దుకుంటుంటే శబ్దానికి లేచింది సరిత.

చెప్పాల్సిందంతా చెప్పాక షూస్ వేసుకుని బయలుదేరాను.

శ్రీనగర్ హెడ్‌క్వార్టర్స్‌కి తెల్లవారుజామున వెళ్ళి అటెండయ్యేసరికి అక్కడ



హెక్టిక్ డిస్కషన్స్ జరుగుతున్నాయి. వాళ్ళని విడిచిపెట్టడం తప్ప మరో మార్గం కనిపించడం లేదు. వ్యవధి చాలాతక్కువగా వున్నది. రాష్ట్రపతి ఈ విషయంలో చాలా ఖంగారుగా వున్నాడు. ఏమి చేయలేని పరిస్థితిలో నాతోబాటు ఇంకో నలుగురి బృందంద్వారా వాళ్ళని, వాళ్ళ అనుచరులు చెప్పిన గుండ్ దగ్గరకు చేర్చాలని డిసైడ్ చేం

ట్ నిర్ణయం తీసుకుంది.

గట్టి కాపలాతో వాళ్ళను తీసుకొని గుండ్‌వైపు బయలుదేరాం. వాళ్ళు చెప్పిన కొండ ప్రాంతమంతా నిర్మానుష్యంగా వుంది. దగ్గరకెళ్ళి చూస్తే ఓ పాత జీపు కన్పించింది. దాని స్టీరింగ్ మీద ఓ కాగితం వేలాడగట్టుంది. 'మీరు వాళ్ళని జీపులో వదిలి వెళ్ళి కొండవెనుక భాగాన వున్న జీలం నది ఒడ్డున మీ పిల్లలను తీసుకెళ్ళండి.

అనవసరపు ప్రయత్నాలేవీ చేయొద్దు – MJF అని. వాళ్ళనలా విడిచి వెంబడిద్దామనుకొన్నాం కాని ఏమో వాళ్ళే బారియల్లోనుంచో ఇది గమనించి పిల్లలకేమన్నా కీడు తలపెడ్తే ఇబ్బంది పడాల్సొస్తుంది. వాళ్ళంతా సమర్థులు గూడాను! ఆలోచనలకు స్వస్తి చెప్పి వెనక్కెళ్ళి వాళ్ళని తీసుకొని బయలుదేరాం.

ఇంత శ్రమ పెట్టించిన వాళ్ళమీద పీకలదాకా కోపం వచ్చింది నాకు. ఏమాత్రం జాలి, దయ లేని వాళ్ళను ఊచకోత కోస్తే తప్ప దేశానికి భద్రత లేదు. వస్తూ వస్తూ శ్రీనగర్ హెడ్‌క్వార్టర్స్‌కి వైర్‌లెస్‌లో ఇన్‌ఫాం చేశాను.

వాళ్ళు ఉత్తరం వైపుగా వెళ్ళే అవకాశాలు మెండుగా వున్నాయి. కేపోర్‌గాలి నుంచి కిషన్ గంగాతీరం దాకా భద్రతాదళాలను అప్రమత్తం చేయండి అని.

క్వార్టర్స్ కొచ్చేసరికి సాయంత్రమయింది. అప్పటికే ఈవినింగ్ ఎడిషన్‌లో పిల్లలు సురక్షితంగా వస్తున్నారన్న వార్త వచ్చేసింది. జనాలతోపాటు మంత్రులు కూడా హాయిగా ఊపిరి పీల్చుకున్నారు. కాని అసలు బాధ ఇప్పటినుంచే ప్రారంభమవుతుందని తెలుసు.

బాత్‌రూమ్‌లో కెళ్ళి షవర్‌బాత్ చేసి తల తుడుచుకొంటూ వచ్చేసరికి రూమ్‌బయట క్యాప్టెన్ రూపేష్ నించుని వున్నాడు. అతనిక్కడ మూడేళ్ళనుంచి పనిచేస్తున్నాడు. నేను లేకపోతే నా ప్లేసులో ఇతనికి ప్రమోషనిచ్చి ఈ బాధ్యత అప్పగించుండేవారు.

'హాయ్ కాప్టెన్! ఎని ఇన్‌ఫర్మేషన్ అబౌట్ ద మిలిటెంట్స్' అన్నాను.

"నో సర్! బోర్డర్‌వాకీ దగ్గర కూడా మన సైనికులెవరికీ వాళ్ళు కన్పించలేదు. అయినా అక్కడ వాళ్ళకోసం వెదకడం కంటే తల్లకిందులుగా తపస్సు చేయటం బెస్ట్" అర్థోక్తిగా చెప్తూ ఆగాడు నా కళ్ళలోని కరుకుదనాన్ని గమనించి.

"కనీసం సెక్యూరిటీ అన్నా పకడ్బందీగా ఉంటే మరింతమంది తలనొప్పి కాకుండా నివారించొచ్చుగా" అన్నాను.

రూపేష్ ఓ చిన్న వెర్రి నవ్వు నవ్వాడు. "సార్! మీకే విషయాలు తెలిసే ఎందుకడుగుతున్నారో తెలియడం లేదు. పాకిస్తాన్ నుంచి వీళ్ళకి అఖండమైన మద్దతుంది. క్రయిట్ మేడ్ UZC సబ్‌మెషీన్‌గన్స్, చైనీస్ RPGలు, ఈక్విలయిజర్స్ పట్టుకొని ఐదువేలమంది దాకా వస్తుంటే, సాధారణమైన తుపాకులతో మన సైనికులు వాళ్ళ నడ్డుకోగలరా?! అందునా ఏ క్షణాన ఎక్కడ్నించి వస్తున్నారో తెలియని పరిస్థితిలో వీళ్ళను ఇక్కడ లోకల్ పబ్లిక్ ఆశ్రయమిస్తుంటే, కాపలాకాయటం మాట్లాడినంత తేలికకాదు"

వెటకారంతో నిండిన గొంతుతో అన్నాడు.


నిజమే! ఆ విషయం నాకూ తెలుసు. ఆరొందల నలభై కే.మీ పొడవునా ఉన్న వాస్తవాధీన రేఖ దగ్గరలో వున్న రెండు వార్ పోస్టులను నాశనం చేసి లోపలకు ప్రవేశించగలుగుతుంటే సామాన్య సైనికుడి గతేమిటి?' అతనితో వాదనలో ఓడిపోవడం ఇష్టం లేక అన్నాను.

"మొన్న ఒక అస్సామీ సుబేదార్ కొద్దిపాటి దళంతో 'దూధి' దగ్గరకెళ్ళి అల్ఫామే స్టైల్ ఒంటరి పోరాటం సాగించారు గుర్తుందా ఆరు గంటలపాటు పద్నాలుగు వేల అడుగుల ఎత్తున ఏ సహాయం లేకుండా ఎదిర్చి నిలిచారు. ఆ తరువాత డెబ్బై రెండు గంటల నిర్విరామ పోరాటంలో 73 మందిని చంపి, 15 మందిని అరెస్టు చేశారు గుర్తుందా? కేవలం ఇద్దరు జవాన్ల నష్టంతో — ఇటీవలి కాలంలో దీన్ని మించిన బ్రేక్‌త్రూ లేదు. ప్రతికూల పరిస్థితులలోనైనా ఆ మాదిరి స్ఫూర్తితో పోరాడితే తప్పక గెలుస్తాం" ఆఖరి మాటలు వత్తి పలుకుతూ అన్నాను.

'నిజమేసార్! కానీ యేవైపునుంచి ప్రమాదం సంభవిస్తుందో తెలీని ప్రమాదభరితమైన ఘట్టాలలో ఇరుక్కొని ప్రాణాలు పోగొట్టుకోటం అంత విజ్ఞత కాదనుకుంటాను. కనీసం కొంతకాలం పరిస్థితి బాగుపడేదాకా దూధి దగ్గరకెళ్ళి టెరీస్ వారీ వెళ్ళి మనంతట మనమొక్కళ్ళం ఏమీ చేయలేం సార్'

'క్యాప్టెన్ చదువుకొనే రోజుల్లోని గోల్డ్ స్మిత్ వాక్యాలు గుర్తొస్తున్నాయి. 'ది గ్రేటెస్ట్ ఆబ్జెక్ట్ ఇన్ ది యూనివర్స్ ఈజ్ ఎ గుడ్‌మాన్ స్ట్రగ్లింగ్ విత్ యాడ్‌వర్సిటీ' అని నువ్వు చెప్పినట్లు మన జీవితాలూ విలువైనవే కానీ ఈ ప్రపంచంలో ఇంకొకళ్ళ కోసం మన ప్రాణాలను పణంగా పెట్టి గడిపే ఈ జీవితం మరింత ఉన్నతత్వాన్ని ఆపాదించుకుంటుంది!'

రూపేష్ మొహంలో ఏ భావం కన్పించ



మంచా స్థిరంగా కూర్చుని పరికిస్తున్నాడు.

ఇంతలో డిన్నర్ టైమ్ కావటంతో అందరూ కింది హాల్లోకి దిగి వచ్చాం. తింటున్నంతసేపూ నా ధ్యాస మిలిటెంట్స్ మీదే వుంది. వాష్ బేసిన్ దగ్గర చేతులు కడుక్కుంటుంటే పక్కనే ఎవరో మాట్లాడుకోవడం వినిపించింది.

'యూరి హైడల్ ప్రాజెక్టునుంచి కిడ్నాప్ చేసిన స్వీడన్ ఇంజనీర్లను వదిలిపెట్టారా?'

'ఏమో తెలీదు'

ఎందుకో తెలీదు. నాకు ఫ్లాష్‌లా తట్టింది. గురెజ్‌నుండి జీలమ్ రివర్ పశ్చిమంగా పాకిస్తాన్ వైపుకుంటుంది. దారిలోనే యూరి హైడల్ ప్రాజెక్టుంది. వాళ్ళు మామూలుగా బయలుదేరి ముజఫరాబాద్ వైపు చేరుకోవచ్చు. తామనవసరంగా ఆక్రమిత కాశ్మీరువైపు బందోబస్తు చేయించాం. ఈ ఆపరేషన్ ఎలాగైనా నేనే చేసితీరాలి. దృఢనిశ్చయంతో చేతులు రాసుకుంటూ జనరల్ మేజర్ వర్మ గదిలోకి అడుగుపెట్టాను.

అంతా విని సంభ్రమంతో కూడిన ఆశ్చర్యంతో 'అయితే ఈ రాత్రికే బయలుదేర్తావా? నీతోపాటు కాప్టెన్ రూపేష్ మరో ఇద్దరు కార్పొరల్స్ తోడుగా తీసుకెళ్ళు.

'ఓకేసార్' ముందుగా ఎక్కువమంది అనవసరం. అవసరమయితే నేను ఇన్‌ఫామ్ చేస్తానని వడివడిగా బయటకొచ్చాను.

ఏమనుకున్నాడో ఏమో రూపేష్ గూడా ఏమీ మాట్లాడకుండా బయలుదేరాడు. స్పెషల్ హెలీకాప్టర్ సహాయంతో గుల్‌మార్గ్ మీదుగా 'యూరి' వెళ్ళేసరికి రాత్రి పన్నెండయింది. అక్కడంతా కాపలా బానే వున్నది. దాంతో మోటారు బోటేసుకొని నది దాటి అవలి తీరం వైపుకొచ్చాం. వీళ్ళీపాటికే బోర్డర్స్ దాటుంటారో తెలీదు. ఎంతమందున్నారో తెలీదు. ఎటొచ్చీ దూధి కిందగా టాంగ్‌ధర్ సెక్టారులో ట్రెయిన్డ్ మిలిటెంట్స్ సహకారం వాళ్ళు తప్పనిసరిగా తీసుకుంటారనే స్ట్రాంగ్ సపోజిషన్ కోసం ఇంత రిస్క్ తీసుకుంటున్నాము. అక్కడ ప్రాజెక్టు స్టాఫ్ హౌస్‌లో కొంచెంసేపు కూర్చుని బయలుదేరాం. సన్నటి రహదారి గుండా ఉత్తరంవైపు మూడు కిలోమీటర్లు నడిచేసరికి ఓ పక్కన ఎవరో అంతకుముందు నివసించి వదిలేసిన పాకం శిథిలాలు కన్పించాయి. బాగా రాత్రయింది. ఓ పక్షి ఎక్కడినుంచో వికృతంగా అరుస్తోంది. పల్చటి వెన్నెల మబ్బుల చాటు చందమామ మీదనుంచి మంచుపై రాళ్ళపై బడి ప్రతిఫలిస్తోంది. ఇంతలో దూరంగా పుష్ప కిలోమీటరు రాయిపైన మెరూన్ రంగులో ఏదో రాసుండటం నన్నాకర్షించింది. కార్పొరల్స్ ఇద్దరూ దాని దగ్గరకెళ్ళారు. ఆ సంకర లిపి బాగా తెలిసిన ఒకడు ముందుకొంగి దాన్ని పట్టుకొని చదువబోతుండగా అప్పుడు జరిగింది విస్ఫోటకం. అవయవాలు పట్టటానికి వీలులేనట్లుగా ముక్కలైపోయారు. ఓ క్షణం కంపించిపోయాను. అంటే వాళ్ళకు ముందుగానే తెలుసన్నమాట. మనమిక్కడ కొస్తామని, అందులో ఇంతకుముందే ఇక్కడ ఒకటి రెండు ఎన్‌కౌంటర్లు జరిగాయి. రూపేష్‌వైపు చూశాను. అతనేమీ మాట్లాడలేదు. అలానే

చూస్తున్నాడు నిర్వికారంగా. మబ్బులు కప్పు కమ్ముకొస్తున్నాయి. చీకటి బాగా చిక్కబడ్తోంది. చేయిలోని పిస్టల్ గట్టిగా పట్టుకొంటూ నడుం దగ్గర వైర్‌లెస్ తీద్దామని చెయ్యి పెడుతుండగా సన్నగా వినిపించింది శబ్దం. గాలి రివ్వున వీస్తోంది. జీపులో లోడ్ చేసిన కార్పొరల్స్ గన్స్‌తోపాటుగా స్పెషల్‌గా తయారుచేసిన స్మోక్ బాంబ్స్ వున్నాయి. ఓ రెండు చేతిలోనికి తీసుకుని పిస్టల్ గట్టిగా పట్టుకుని చెవులు రిక్కించి మొండి ధైర్యంతో ముందుకడుగు వేశాను. గాలి హోరులో అది రహదారినుంచి క్రమేపీ దగ్గరవుతుంటే పూర్తి రియాక్షింగ్‌పొజిషనల్‌లో నిలబడ్డాం. గాలి దశ మోసం చేసింది. ఊహించినట్టు ముందునుంచి కాక పక్కనున్న రాళ్ళు రప్పలమీదనుంచి ఓ వింత రకపు మోటారు వెహికల్ మీద ఎకె–47తో గర్జిస్తూ రహదారిమీదకొచ్చారు ముగ్గురు దూసుకుంటూ.

వెంటనే నేలమీద పడుకొన్నాం ఇద్దరం. పిచ్చిగా కాలుస్తూ వస్తున్నారు మావైపే నలభై మీటర్ల దూరం నుండి. చేతిలోని స్మోక్ బాంబ్స్ తీసి విసిరాను. ఒక్కసారిగా పొగ లేచింది. వెంటనే లేచి ఎగిర్దయిపోయాను ఓ బండరాయి చాటుకెళ్ళి. రూపేష్ కన్పించలేదు నాకు పొగ మధ్యలో. నా గురి మీద నాకు చాలా నమ్మకమెక్కువ. ఆ అనెక్స్‌పెక్టెడ్ అట్టాంకి మధ్య ఏం చేయాలో తెలీక రహదారికి పక్కగా కాలుస్తూ ఒకడు కన్పించాడు వంగి కళ్ళు చిట్లిస్తూ అంతే ఆగకుండా టపాటపా కాల్చేశాను. పిట్టలా కూలిపోయాడు. శబ్దం వచ్చిన దిక్కుగా మిగతా ఇద్దరూ కాల్పడం ప్రారంభించారు. కానీ దురదృష్టం ఆ బండరాయి చాటునుంచి నేనూ కాలుస్తున్నాను. ఆ భేయాస్‌లో రాయిపక్కని తడిసిన మట్టిలో షూ జారింది ముందుకు పడ్డాను. గడ్డానికి రాయి తగిలి రక్తం స్రవించసాగింది. పిస్టల్ పక్కన రెండు రాళ్ళ మధ్యలో పడింది. దూరంగా వున్న వాళ్ళకిదేమీ కన్పించలేదుగానీ, యేదో జరిగిందని అర్థమవుతోంది. నెమ్మదిగా వస్తు



# ఆవేశం!

మంత్రిగారి పి.ఎ.ని విలేఖరి ఆశ్చర్యంగా అడిగాడు
"ఉపన్యాసం ఇస్తుండగా మంత్రిగారు మైకు విరిచేసి పారిపోతున్నారేమిటి?"
"నిన్నటివరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల ఆవేశం ఇంకా తగ్గలేదనుకుంటా!"
"....!?!"

పోలిశెట్టి రామారావు (తూ.గో.జిల్లా)

కొస్తున్నారు. ఇంతలో రూపేష్ జీపువైపు వడివడిగా నడుస్తూ కన్పించాడు. జీపులో లోడ్ చేసిన గన్స్ ఉన్నాయి. మనసులోనే అతనికి థాంక్స్ చెప్పుకున్నాను. రూపేష్ జీపెక్కి స్టార్ట్ చేశాడు. వాళ్ళు అటేపు చూస్తుండగానే వేగంగా రివర్స్‌లో వెళ్ళి పక్కకి తిప్పి వెనక్కు దూసుకుపోయాడు బుల్లెట్లను తప్పించుకుంటూ. ఓ క్షణం నిశ్చేష్టుడనయిపోయాను. మనసంతా పరిప్లవమై పరితాపమై పరిటిల్లి ఉత్తుంగ, సముత్తుంగ అగ్ని కీలక విస్ఫోటన పరివృతమై ప్రకంపించింది. తనిక్కడ మరణిస్తే అతనికి ప్రమోషన్ ఖాయం. రీజన్ ఏదైనా చెప్పుకోగలడు. అతనికిష్టం లేకపోయినా వచ్చి ఇంత కూల్‌గా తీర్చుకున్నాడన్నమాట ప్రతీకారం అనుకుంటూ రాళ్ళచాటుకి మరింత నక్కాను. వాళ్ళు మరింత దగ్గరకొచ్చారు. ఇంక తెలిసిపోయింది. నేనేమీ చేయలేనని ఆకాశమంతా మబ్బులు కమ్ముకొనుండటంతో కారు చీకటిలో ఏమీ కన్పించటం లేదు. అయిపోయింది మహాఅయితే ఇంకో పది సెకన్లు టప్‌మన్న శబ్దంతో వర్షం ప్రారంభమయింది

దూరంగా ఓ మెరుపు జిగేల్‌మని మెరిసింది. అప్పుడు కన్పించారిద్దరూ చాలా దగ్గరలో ఒకడిటే తిరిగి చూస్తున్నాడు. ఊహించినంత మొరటుగా లేకపోయినా వర్షపు నీళ్ళ ధారలు తలమీద నుంచి కారుతూ ఉండగా వాటి మధ్యనుంచి కసిగా చూసే కళ్ళు కన్పించాయి.

ఇంకో సెకనులో నన్ను సమీపిస్తాడనంగా దిక్కులు పిక్కటిల్లిపోయేటట్లు ప్రతిధ్వనించింది ఓ పిడుగు శబ్దం. ఒక్కసారి ఉలిక్కిపడి తమాయించుకోబోయాడు. ఆ క్షణం చాలు నాకు. అమాంతం వాడి మీదకు లంఘించి ఒడిసి పట్టుకుని వాడి చేతిలోని పిస్టల్ లాగబోయాను. పక్కనున్న వాడు ముందు బెదిరినా వెంటనే ట్రిగర్ నొక్కాడు. ఈ పరిణామం ముందే ఊహించి నేను పట్టుకున్న మిలిటెంట్‌ని ఒక్కసారి బలంగా లాగి అడ్డుంచటం అతని పిస్టల్ నుంచి రెండుగుళ్ళు వీడి కాలి మడమ. నుంచి దూసుకుపోవడం ఒకేసారి జరిగింది. అబ్బా అని అరుస్తూ కుప్పకూలిపోయాడు. వాడివెనుక 9ఎంఎం పిస్టల్ లాక్కొని అదే వూపులో హామర్‌లాగి వేగంగా షూట్ చేశాను. కానీ పక్కకు తప్పుకున్నాడు. వర్షపు ధాటిలో చూడటమే కష్టమవుతోంది. వెంటనే ఇటుపక్కకు పరిగెత్తుతూ వచ్చేశాను రహదారికిందకు. కానీ కాళ్ళల శబ్దమేమీ విన్పించలేదు. భుజానికి రాసుకుంటూ వెళ్ళి

పట్టుంది బుల్లెట్. చెయ్యి పట్టుకుని బాధగా కూర్చుంటున్నాడు. ఇంక ఆలస్యం చేయలేదు. వెనక్కి వెనక్కి నక్కుతూ వెళ్ళి కోల్డ్‌రేంజిలో ఒక్కసారి ట్రిగ్గర్ నొక్కాను. టప్‌మన్న శబ్దం వచ్చింది. తూటాలయిపోయాయి. ఆ వర్షపు హోరులో వాడికేమీ వినబడలేదు. పైపెట్టు వాడి చేతిలో తుపాకీ లేదు. భుజం మీదనుంచి కారుతున్న రక్తాన్ని మరోచేత్తో అదిమి పెడ్తున్నాడు. 'కదిలావంటే చంపిపారేస్తా' ఉరుములాంటి గొంతులో అలాగే పిస్టల్ పట్టుకుని దగ్గరకెళ్ళాను. వాడు కంప్లీట్‌గా సరెండర్ అయిపోయినట్లు నిస్త్రాణగా కూర్చున్నాడు. ముఖంలో అలసట బాగా కన్పిస్తోంది. వాడి పిస్టల్ కిందనుం

ది స్వాధీనం చేసుకుని, కార్పొరల్స్ బాగ్‌ను ండి రోప్ తీసి వాళ్ళిద్దరి కాళ్ళు చేతులు కట్టేసి వాళ్ళ వెహికల్‌లోనే పడేసి స్టార్ట్ చేశాను గెస్ట్ హవుస్ వైపు.

'ఎక్కడ ట్రయినింగ్ పాకిస్తానేగా?' కటువుగా అడిగాను.

'అవును' బాధగా చెప్పాడు. బుల్లెట్ కాలి మడమకు తగిలిన వ్యక్తి 'ఆ ఆర్మీరినేం చేశారు?'

'బోర్డర్స్ దాటించి తిరిగొస్తున్నాం' మళ్ళీ అతనే చెప్పాడు. గెస్ట్‌హౌస్‌కి రాగానే వాళ్ళిద్దరినీ కింది గదిలో తాళం పెట్టి పైన రూమ్‌లో కొచ్చాను. అంత అలసటగా ఉన్నా పడుకోబుద్ధి కావడం లేదు. ఫ్లాస్క్‌లో టీపోసుంది. నిజానికి ఆ తుపాకీలో తూటాలున్నట్లయితే వారిద్దరినీ ఎప్పుడో చంపేసుండేవాణ్ని. కానీ రూపేష్ చేసిన ద్రోహపు షాక్ నుంచి తేరుకోలేదు.

మనసులో ఏమూలో నాక్కు పట్టుంచిన మానవతకు వాళ్ళకు కూడా ఓ కప్ ఇవ్వాలనిపించింది. కిందకెళ్ళి [illegible] కప్పు టీ ఇద్దరికీ ఇచ్చాను. బయటనుంచి పల్లెగాలి రివ్వున కొడ్తోంది. కూర్చొన్నతను కృతజ్ఞతా పూర్వకంగా చూశాడు.

అప్పుడడిగాను 'ఇంతమందిని పొట్టనపెట్టుకుంటూ సాగించే మీ ఉద్యమపు ఆశయం ఏనాడైనా నెరవేరుతుందా?'

"..."

'మాట్లాడవేం?' గద్దించాను.

అతడు నోరు తెరిచి చూపించాడు. ఆశ్చర్యం! నాలుక కోసేసుంది. తమ రహస్యాలు చెప్పకుండా ఉండటానికి యాక్టివ్ మెంబర్స్‌కిలా చేస్తారా? 'ఈ పేపర్ మీద రాసి చూపిస్తావా?'

అతని కళ్ళనుంచి నీళ్ళు కారుతున్నాయి. అతడో నిరక్షరాస్యుడు.

నిజంగా పిటియబుల్ కండిషన్. పక్కన పడుకొని వున్నవాడు మూలుగుతూనే చెప్పాడు. 'మేమీ గ్రూపులో చేరకపోతే మా కుటుంబ సభ్యుల్ని కిడ్నాప్ చేస్తామని బెదిరిం

## లండన్ జూ కష్టాలు



నిధుల కొరత మనదేశంలోనే కాదు! ప్రపంచాన్నంతా వేధిస్తోంది! 1828వ సంవత్సరంలో ప్రారంభించిన అత్యంత పురాతనమైన 'లండన్ జూ' ప్రదర్శనశాల కూడా ప్రస్తుతం నిధుల కొరతను ఎదుర్కొంటోంది! దాంతో మూడొందల ఉద్యోగుల్ని తీసేయడమే కాక, 'జూ'లో ఉన్న 8 వేల జంతువుల్లో 1300 జంతువుల్ని మరోచోటికి తరలిస్తున్నారు!

జూపిటర్

చారు సాబ్! అప్పటికీ లొంగకపోతే మమ్మల్ని ఓచోట బంధించి తీవ్రంగా కొట్టారు. కనీసం మా భార్యాపిల్లలన్నా పస్తులుండటం దేనికని ప్రాణాలమీద ఆశలొదులుకొని ఇలా ప్రయాణిస్తున్నాం ఆర్తిగా చెప్పాడు. కళ్ళు మూసుకుంటూ.

ఇంక విననవసరం లేదు. ఏ మనిషిని ప్రత్యక్షంగా తప్పుపట్టలేము. వాళ్ళు పెట్టే చిత్రవధలు భరించటం కంటే ఇదే మేలనుకొన్నారు. తమ నిస్సహాయత, అసమర్థత మీద ఉన్న కసిని ఏదో రకంగా తీర్చుకోవాలనే వెర్రి ఆవేశం వాళ్ళని ముందుకి నడిపిస్తుంది.

పైకొచ్చేశాను. కిటికీలోంచి దూరంగా 'శాప్ం షబరి' పర్వతాల మీద మంచు దుఃఖంలా కరుగుతోంది. తిలక్ గుర్తొచ్చాడు. ప్రభాతం సముద్రం మీద వెండి నౌకలా ఊగులోంది. ఎందుకో తెలీదు. వియత్నాం యుద్ధంలో చనిపోయిన సైనికుల తల్లి రోదనలు గుర్తొచ్చాయి. గల్ఫ్ యుద్ధం బారినపడి అనేకమంది తోటివారు చావగా ఆస్తులన్నీ విడిచిపెట్టి ఆహార పొట్లాలకోసం ఆర్తిగా చూసే కుర్దిష్ శరణార్థులు గుర్తొచ్చారు. వాళ్ళ ముఖంలోని నైరాశ్యం బాధాతప్త హృదయ వేదన ఓ పెనుతుపానుగా మారి కబళించడానికెంతో కాలం పట్టదు. మొదటి ప్రపంచ యుద్ధానంతరం పరమ నీచంగా ఊచకోత కోయబడిన జర్మనులు ఓ వ్రదం గ. కొడుకు నియంతగా మారి ప్రపంచ చరిత్రనే మార్చేశాడు ఇంకో ప్రపంచ యుద్ధంలో, ఈ ప్రపంచం మీది ద్వేషంతో!

మనిషి తన సహనపు రఃల్డ్ పాయింట్ వంటి పడే బాధల ద్వారా ఓరకపు సినిసిజాన్ని పొందుతాడు. అదే ప్రపంచంపైన మాలిగ్నెన్సే పెంచుతుంది. ఆ పోకడలకు చెందిన మిలిటెంట్స్, అసలు నా ప్రాణం కాపాడలేదని కాదు తన ప్రమోషన్ కోసం దేశ భవిష్యత్తునే త్యాగం చెయ్యగలిగిన రూపేష్ కన్నా ఎన్నిరెట్లు దుర్మార్గులు? ఈ రకంగా చూస్తే స్వార్థానికి లొంగనిదెవరు? తమ మట్టుగా గిరిగీసుకుని రెండు పూట్లా తిని హాయిగా పడుకొని ఉదయాన్నే లేచి ఉద్యోగాల పరుగులు ప్రారంభించే జనావళికి షుఱువంటి జీవుల వేదనలు తెలియవు. నిజానికి వీళ్ళందరికంటే తాము చాలా అదృష్టవంతులమని ఆ అదృష్టపు ఫలాలనందరకూ పంచాలని వీరెందుకనుకోరు. కట్టలు తుట్టలుగా పెరిగిపోతున్న ఈ ఉన్మాదపు వేళ్ళను పెకిలించివేయగల కరుణ, దయ, ఆర్ద్రత ఎవరు పంచిపెట్టగలరు?

అసలు వేదవ్యాస్ చెప్పినా, నాస్ట్రడామస్ చెప్పినా ఎవరు చెప్పినా చివరకు ప్రళయమనేగా. ఏ ప్రోగ్నొస్టికేటరైనా అల్టిమేట్‌గా సుఖశాంతులమయమైన ప్రపంచ జీవనం సాధ్యపడుతుందని చెప్పరే! బహుశా వారి ఆలోచన కూడా ఇదేనేమో.

ఇలా కొనసాగుతూపోతే చివరకు రాబందుల రెక్కల చప్పుడు పయోధర ప్రచండ ఘోషం ఝుం ఝుం ఝా నిల వృక్షధ్వానం తప్పవని

ఈ ప్రళయ ఘోషని పట్టించుకోని ప్రపంచం అరవై ఆరువేల ఆరొందల మైళ్ళ వేగంతో హాయిగా నిద్రపోతోంది. *